సీతప్ప ఆగిపోయేసరికి రావమ్మ, "అయితే అలా వెళ్ళి తొంగి చూసొద్దాం, పదండి!" అన్నది

భద్రాచలం మేడమీ దున్నాడు. రావమ్మ కిందనే కూతురిదగ్గి రుండిపోయింది. సీతప్ప జంకుతూ జంకుతూ పైకి వెళ్లాడు.

"ఎప్పుడు రావడం? రండి, కూచోండి," అన్నాడు భద్రాచలం మావ గార్ని.

"మేవొచ్చా? ఏం? చాలా రోజుల యింది. దాదాప్పదిరోజులు కాలా? కోడలు పురిటినీళ్ళోసుకునేనాటికి చేరాం. రాక రాకొచ్చాం గదా అని నాల్రోజు లుండి పోయాం వంతే! వచ్చిన్నాటినుంచీ వియ్యాల వారింటే బొ వోసన నిజానికి ఇంకా ఉండవలసిన చోట్లున్నాయి. యేకంగా నెల్రోజులు సెలవు పెట్టేషాన్లే. మా మాటకేంగాని మీరంతా కులాసావే గదా! అదే కావాలసింది అంధా తలో మూలా విసిరేసినట్టయిపోయాం, సత్తెం కూడా ఇంటిదగ్గిర లేకుండా అయిపోవ డం చూడుతమాషా! మన చేతిలో ఏ(హ్మీ లేదు!"

సీతప్ప సోదంతా పూర్తికానిచ్చి, "మీ సత్యం విషయం మీకు సరిగా తెలీదు లాగుంది. వాణ్ణి వాడి మావగారూ, బావ మరిదీ బానిసకన్న హీనంగా చూసి, వాడి చేత జీతం బత్తెం లేని వెట్టిచాకిరీ చేయి స్తున్నారు. ఇంటి మగవాళ్ళు గౌరవించని వాణ్ణి ఆడవాళ్లు గౌరవిస్తారా? సత్యం



కొస్తాం? మన కిక్కడేంపనీ? ఏ యెండ కా గొడు గన్నారు ఈశ్వరాగ్గె లేందీ ఈగైనా వాలదుట. పనసకాయ దొరికి న్నాడే తద్దినం పెట్టమని శాస్త్రరం! అంచేతను—"

తానేవంటున్నదీ తనకే అర్థంగాక

లేదుగదా ? మరిహనేం ? నే జెప్పేది కాస్తవింటివట్టాయినా, అభిప్రాయాలన్నీ మార్చేసుగుంటావు. నీ అజ్ఞానం అలా విడిపోయూరుకుంటుందేవి టనుకున్నా వేవిటోను !'' అని ఆయన ఆరంభించాడో లేదో భద్రాచలం, ''మీరిక కిందికి వెళ్ళిపొండి ! ఈ సంగతి తరవాత మాట్లాడుకుందాం,'' అన్నాడు.

ఇది జరిగిన మర్నాడే సత్యం, "ఇదుగోనమ్మా," అని తల్లి చేతికిచ్చాడు.

"ఏవిట్రాయివీ ?'' అన్న దావిడ.

''నీకూ, నాన్నకూ టిక్కెట్లు. మీరివాళ పట్నం వెళ్ళిపోతున్నారు,'' అన్నాడు సత్యం...

రైల్లో సీతప్ప ఏడిచేశాడు.

"చాలా చెడ్డరోజులు. ఆ శ్రీరామచంద్రమూర్తి వారి దయకు తప్పినవాణ్ణయిపోయాను. రామకోటి తగలడిపోయింది. ఒక్కగా నొక్క కొడుకు కార్మికుల్లో కలిసి పోయాడు ప్రాణ గండానా, ధన గండానా మనవరాలు పుట్టింది. ఇహ జల ప్రళయంలో మునిగి సర్వనాశనవై పోవడవే తరవాయి. ఆ నవగ్రహకూటం వెళ్ళిపోకముందే మన గర్భవాసాన పుట్టినవాడు మనకి జల ప్రళయానికి టిక్కెట్టు కొని యిచ్చాడు-"

ఇంక మాట పెగలక సీతప్ప బావురుమన్నాడు.

